క్లుప్తంగా

సీహెచ్‌సీకి సర్జికల్ సామగ్రి వితరణ



సర్జికల్ సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

పామిడి: పట్టణంలోని కమ్యూనిటీ ఆస్పత్రికి గురువారం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యం లో సర్జికల్ సామగ్రిని వితరణగా ఇచ్చారు. రూ. 25 వేలు విలువ చేసే స్టెరిలైజర్, ఫ్యూమి లేటర్‌ను వారు వైద్యాధికారి జీ శివకార్తీక్‌రెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ఆస్పత్రి సిబ్బం ది వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు విశ్వనాథ్, సుధా కర్, హరి, కవి నారాయణమూర్తి, వాసవి మాతృమండలి అధ్యక్షురాలు కే రాజేశ్వరి తది తరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 60 అడుగుల రోడ్డు, మెయిన్‌రోడ్డులోని గార్బేజ్ లిఫ్టింగ్ పాయింట్‌లను గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ పరిశీ లించారు. సేకరించిన చెత్తాచెదారాన్ని నేరుగా డంపింగ్‌యార్డులకే తరలించాలని పీహెచ్ వర్కర్లను ఆదేశించారు. అనంతరం సాయిక్రిష్ణ ఆస్పత్రి వద్ద ఉన్న ఖాళీ జాగాను పరిశీలిం చారు. పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారడంతో స్థలాన్ని క్లీన్ చేయించుకోవాలని సూచిస్తూ స్థల యజమా నికి నోటీసులివ్వాలని శానిటరీ సెక్రటరీలను కమిషనర్ ఆదేశించారు.

ఎంహెచ్‌పీఎస్ కార్యవర్గం ఎన్నిక



రాష్ట్ర కార్యదర్శిని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

గుంతకల్లుటౌన్: మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి(ఎంహెచ్‌పీఎస్) పట్టణ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమితి రాష్ట్ర కార్యదర్శి హఫీజ్ అబ్దుల్‌మాలిక్ తెలిపారు. గురువారం ఎంహెచ్‌పీఎస్ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ కమిటీ అధ్యక్షుడిగా షర్ఫుద్దీన్, ఉపాధ్యక్షు లుగా జి.వలి, జమీల్ అహ్మద్, కార్యదర్శిగా నౌషద్, సభ్యులుగా రెహమాన్, గౌస్‌పీరా, ఫిరోజ్‌ఖాన్, రోషన్, కరీముల్లా, దాదా, గౌస్‌పీరా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్‌మాలిక్, మైనార్టీ నాయకులు సీఎం.ఫిరోజ్, అహ్మద్‌బాష, షేక్షావలి, నూర్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయస్థాయి సదస్సులో 'గేట్స్' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన గేట్స్ కళాశాల విద్యార్థులు

గుత్తి: అనంతపురంలోని జేఎన్టీయూ యూనివర్సి టీలో నిర్వహించిన ఈ మెర్జ్ 2కె 24 సాంకేతిక సదస్సులో గుత్తి గేట్స్ విద్యార్థులు ప్రతిభ కనబ రిచారు. దేశంలోని ఆయా ప్రాంతాలకు చెందిన 30 ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు సాంకేతిక సదస్సులో పాల్గొన్నారు. ఇందులో గేట్స్‌లో ఈసీఈ చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పోస్టర్ ప్రజెంటేషన్, కోడ్ కాం పిటీషన్, సర్క్యూట్ హంట్, టెక్నికల్ క్విజ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ , ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయి సాంకేతిక సదస్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వీకే పద్మా వతమ్మ, డైరెక్టర్ వాణి, సీఎండీ రఘునాథ్ రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నమ్రత, ఈసీఈ హెచ్ఓడి ప్రవీణ్, ఏఓ ఇంతియాజ్ బాషా తదితరులు అభి నందించారు.


మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



శింగనమల సీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల: నిరుపేదలకు మెరుగైన వైద్యం అం దించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. గురువారం ఆమె శింగనమల సీహెచ్‌సీ, తహసీల్దార్ కార్యాల యాన్ని తనిఖీ చేశారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగా హన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీహెచ్‌సీ నూతన అభివృద్ధి కమిటీని ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా ఉంటూ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో అధికారు లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ నిర్మలాకుమా రి, వైద్యాధికారి శంకర్‌నాయక్, సీహెచ్‌సీ సూప రిండెంట్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పప్పుశనగకు ఎండుతెగులు



ఎండు తెగులు సోకిన పప్పు శనగ

- వేధిస్తున్న కలుపు సమస్య
- ఆందోళనలో రైతులు

తాడిపత్రి రూరల్: ఒకవైపు ఎండు తెగులు, మరో వైపు వర్షాభావంతో పప్పుశనగ రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట సాగు చేసి దాదాపు 20 రోజులు కావస్తోంది. సాగుకు ముందు కురిసిన వర్షం అనంతరం ముఖం చాటేసింది. వర్షాలను నమ్మిన రైతులు పప్పుశనగను సాగు చేశారు. ఖరీఫ్‌లో వర్షాభావం, ఇతర కారణాల వల్ల పంట సాగు చేయలేకపోయిన రైతులు రబీలో పప్పుశ నగ సాగుపై ఆసక్తి చూపారు. దుక్కుల సమయం లో వర్షాలు కురవడంతో రెట్టించిన ఉత్సాహంతో సాగుకు సిద్ధమయ్యారు. ఈ సమయంలో అరకొర సబ్సిడీతో కూటమి ప్రభుత్వం రైతులను దగా చేసింది. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతు లకు 40 శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలను

పప్పుశనగ సాగు ఇలా..	
మండలం	హెక్టార్లు
తాడిపత్రి	6,229
పెద్దపప్పూరు	5,345
పుట్లూరు	7,489
యల్లనూరు	3,310

రైతులకు సమృద్ధిగా పంపిణీ చేసింది. కానీ కూటమి ప్రభుత్వం కేవలం 25 శాతం సబ్సిడీతో తక్కువ మంది రైతులకు పప్పుశనగ పంపిణీ చేసింది. దీంతో పలువురు రైతులు పప్పుశనగను అధిక ధరతో ప్రైవేట్ వ్యాపారుల నుంచి కొను గోలు చేశారు. అన్నీ అడ్డంకులను దాటుకొని సాగు చేసిన పప్పు శనగను ఎండు తెగులు, వర్షాభావం దెబ్బతీస్తున్నాయి.



పప్పుశనగ పొలంలో కలుపు నివారణకు మెట్ల గుంటక పాస్తున్న దృశ్యం

22 వేల హెక్టార్లకు పైగా సాగు

తాడిపత్రి వ్యవసాయ సబ్ డివిజన్‌లో 22వేల హెక్టార్లల్లో రైతులు పప్పుశనగను సాగు చేశారు. హెక్టార్‌కు దాదాపు రూ. 21,500 పెట్టుబడి పె ట్టారు. కేవలం 20 రోజుల పంటకు మాత్రమే అం త మొత్తంలో వ్యయం చేశారు. ఇందులో దుక్కు లకు రూ.5,550, విత్తనాలు రూ.7 వేలు, విత్తడా నికి రూ.2500, పంట గ్రోత్‌కు రూ.4 వేలు, పంట సాగు చేసిన 20 రోజులకు తెగుళ్లు ఆశించకుండా పురుగుల మందులకు రూ.2,500 చొప్పున ఖర్చు చేశారు.

సమస్యగా మారిన కలుపు

పప్పు శనగ పంటకు కలుపు తలనొప్పిగా మారిం ది. పంట ఎదుగుదలకు అడ్డంకిగా మారింది. విపరీతంగా కలుపు ఉండటంతో రైతులు ఆం దోళన చెందుతున్నారు. పంట పెరుగుదల సమయంలో విపరీతంగా కలుపు ఉంటోంది. కలుపు తీయడానికి కూలీలకు రోజుకు రూ. 250 చొప్పున చెల్లించాల్సి వస్తోంది. అయినా పూర్తి స్థాయిలో కలుపు పోక పోవడంతో ఎకరాకు రూ. 600 చెల్లించి మెట్ల గుంటకను కొట్టిస్తున్నారు. కొందరు రైతులు స్వయంగా కలుపు తీయడానికి పూనుకుంటున్నారు.

వేధిస్తున్న ఎండుతెగులు

అన్ని కష్టనష్టాలకు ఓర్చి సాగు చేసిన పప్పు శనగకు ఎండు తెగులు సోకి రైతులను కృం గదీస్తోంది. వర్షాభావం ఇతర వాతావరణ పరిస్థితులతో ఎండు తెగులు వ్యాపిస్తోంది. ఎండు తెగులు వల్ల ఎదుగుతున్న పప్పు శనగ పంట మొలక ఎండిపోతోంది. పలు రకాల మందులను పిచికారీ చేస్తున్నా ఎండు తెగులు నియంత్రణ కాలేదని రైతులు వాపోతున్నారు. ఎండు తెగులు వల్ల మొలకలు చనిపోయి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పప్పుశనగ సాగుకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలంటూ మదనపడుతు న్నారు.

పంట దెబ్బతింటోంది



18 ఎకరాల్లో పప్పుశనగను సాగు చేశాను. 20 రోజులకు పైగా వయస్సు ఉన్న పం టకు ఎండు తెగులు సోకింది. తెగులు నివారణకు మందును పిచికారీ చేశాను. అయినా ప్రయోజనం లేదు. అప్పు చేసి పెట్టుబడి పెట్టిన పంట ఎండుతెగులు వల్ల దెబ్బతింటుందేమోనన్న భయం కలుగుతోంది.

– లక్ష్మీదేవి, మహిళా రైతు తాడిపత్రి

కలుపు ఎక్కువైంది



ఏడు ఎకరాల్లో పప్పుశనగ పంటను సాగు చేశా. పంటలు కలుపు ఎక్కువగా ఉండడంతో నివారణకు కూలీల ఖర్చు ఎక్కువగా ఉంటోంది. కలుపు తీయడా నికి కూలీలకు రోజూ రూ.250 చొప్పున చెల్లించాల్సి వస్తోంది. మెట్ల గుంటక కోసం ఎకరాకు రూ.600 బాడుగ అడుగుతున్నారు.

– రంగయ్య, రైతు, తాడిపత్రి

విత్తనశుద్ధి తప్పనిసరి



సాగు సయంలో అన్నదాతలు విత్తనశుద్ధి చేసుకోకపోవడం వల్ల పప్పుశనగకు ఎండు తెగులు సోకుతుంది. ఎండు తెగులు నివారణకు సరైన మందులను పిచికారీ చేయా లి. ఎండు తెగులు ఎక్కువగా సోకి ఉంటే రైతులు సలహాలు, సూచనల కోసం మండల వ్యవసాయాధికారులను సంప్రదించాలి.

– చెంగలరాయుడు, ఏడీఏ

'అపార్' ఇబ్బందులు పరిష్కరించాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గుంతకల్లు రూరల్: విద్యార్థుల వివరాల కోసం కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపార్ వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు కలుగుతున్న ఇబ్బందు లను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసం దర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అపార్ కార్యక్రమానికి విద్యార్థుల జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కావడం, దానికితోడు ఆధార్‌లో ఉన్న చిన్న చిన్న తప్పులతోపాటు, తల్లిదండ్రుల ఆధార్ కార్డులో పొరపాట్లను సరిచేసుకోవాలని సూచించారన్నారు. వీటిని సిద్ధం చేసుకోవడానికి కొన్ని రోజులుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆధార్ నమోదు, మీ సేవ కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారన్నారు. వారి ఇబ్బందులను దృ ష్టిలో ఉంచుకుని ఆదనపు ఆధార్ నమోదు కేం ద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు, త్వరితగతిన జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు విన్నవించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం



కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

గుంతకల్లుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వివరిం చడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి 14వ తేదీ వరకూ సీపీ ఎం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ప్రజాపోరు కార్యక్రమ కరపత్రా లను ఆయన విడుదల చేశారు. పెంచిన నిత్యావ సరాల ధరలు, నిరుద్యోగం, ఆడపిల్లలపై పెరిగి పోయిన అఘాయిత్యాలు, విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజా సమ స్యల పరిష్కారం కోసం 14న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్, మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని, ప్రజలు మద్దతు తెల పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.శ్రీనివాసులు, మారుతి, సి.రమేష్, చంద్ర, జగ్గిలి రమేష్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు



గుంతకల్లులో అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్



గుత్తిలో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

గుంతకల్లు రూరల్/గుత్తి/పామిడి/పెద్దవడుగూరు: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంతో ఎన్నో అనర్థాలు పొంచి ఉన్న నేపథ్యంలో విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదివి తల్లి దండ్రుల కలలను సాకారం చేయాలని రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. గురువారం గుంతక ల్లులోని శంకరానందగిరీ డిగ్రీ కళాశాలలో విద్యార్థు లకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సి పాల్ గోపాల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్ర మానికి రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలో ఎటువంటి వ్యసనాలకు గురికాకుండా మంచి నడవడికతో ముందుకు సాగాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆయన సూచించారు.

- గుత్తి పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కాలేజీలో గురువారం పోలీసులు మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్‌లు మాట్లాడుతూ యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్ర యాలు జరుగుతున్నట్లైతే పోలీసులకు సమా చారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగమాణిక్యం, ఆజాద్, కాలేజీ సీఈఓ శ్రీరా ములు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- పామిడి మండలంలోని ఏపీ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్ వాడకంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ యుగంధర్ మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయక, ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవా లన్నారు. కార్యక్రమంలో పీడీ నరేష్, విద్యా ర్థులు పాల్గొన్నారు.
- పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాను వినియోగిం చడం వలన కలిగే నష్టాలను వివరించారు. అలాగే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాల న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బం ది పాల్గొన్నారు.



పామిడిలో మాట్లాడుతున్న సీఐ యుగంధర్



పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడండి

గార్లదిన్నె: సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలని ఎంపీడీఓ యోగానందరెడ్డి గ్రామ సచివా లయం సిబ్బందికి సూచించారు. గురువారం మం డలంలోని కమలాపురం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీ లించి, ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. సచివా లయ సిబ్బంది గ్రామంలో పారిశుధ్యం, వైద్యం, తాగునీరు, వీధిలైట్లు, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అప్రమత్తంగా ఉండి సమస్యలు పరిష్క రించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి దారులకు అందేలా కృషి చేయాలన్నారు.

ఉపాధి పనులపై గ్రామ సభలు

గార్లదిన్నె: మండల కేంద్రం గార్లదిన్నెతోపాటు బూదేడు, ఇల్లూరు, కనంపల్లి, ఎంపీఆర్ డ్యాం, ముకుందాపురం, మర్తాడు, ముంటిమడుగు మర్తాడు, తిమ్మంపేట, యర్రగుంట్లలో గురు వారం గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉపాధి పనులను గుర్తించామన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్ట్

పుట్లూరు: మండలంలోని ఎల్లుట్లలో అక్రమం గా బెల్టుషాపు నిర్వహిస్తున్న పెద్దనారాయణ అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. అతడి నుంచి 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

యాడికి: రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధిం చి ఓ వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసుల వివ రాల మేరకు.. మండలంలోని పెండేకల్ వద్ద గుత్తి–తాడిపత్రి రహదారిలో గత అక్టోబర్ 13న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గుంతకల్లుకు చెందిన మంగళ శ్రీరా ములుగారి రఘునాథ్ తీవ్రంగా గాయపడి అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం రఘు నాథ్ కుమారుడు చందు (26) ఫిర్యాదు మేర కు.. ప్రమాదానికి కారణమైన తాడిపత్రికి చెం దిన శివపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భూ సమస్య పరిష్కారంపై ఆరా

పెద్దవడుగూరు: మండలంలోని కొండుపల్లిలో సర్వే నెంబర్ 699లో ఐదు ఎకరాలకు సంబంధించి జిల్లా మైనింగ్ అధికారులు గురువారం సర్వే చేశారు. ఆ పొలానికి సంబంధించి కొలతలు వ్యత్యాసం ఉందంటూ యాడికి మండలం రాయల చెరువు గ్రామానికి చెందిన శరణ్ అనే వ్యక్తి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో సర్వేయర్ ఉమాదేవి, ఆర్ఐ కవిత, పెద్దవడుగూరు మండల సర్వేయర్ ప్రసాద్ లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచా రణ చేసి కొలతలు వేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈఓఆర్‌డీకి అదనపు బాధ్యతలు

పెద్దవడుగూరు: మండల ఈఓఆర్‌డీగా విధులు నిర్వహిస్తున్న నరసింహారెడ్డికి ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పని చేస్తున్న ఎం పీడీఓ బారెన్‌సాహెబ్ సస్పెండ్ కావడంతో.. ఆ స్థానం ఖాళీ ఉంది. దీంతో ఉన్నతాధికారులు ఈఓ ఆర్‌డీకి బాధ్యతలు అప్పగించారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు.

పాఠశాలకు ఫర్నీచర్ వితరణ

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వి.రామాంజినేయులు ఫర్నీచర్ వితరణ చేశారని హెచ్‌ఎం వసుంధర తెలిపారు.ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

అనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

గార్లదిన్నె/బుక్కరాయసముద్రం: గార్లదిన్నె మండలంలోని కేకే తండాలో యర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అనిమీయా వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో 40 సంవత్సరాల్లోపున్న ప్రజలకు స్క్రీనింగ్ వైద్య పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యోగానం దరెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే బుక్కరాయసము ద్రంలోని గిరిజన వసతి గృహంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనీమియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థు లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మాన్, ఎంపీపీ సునీత, మండల డాక్టర్ స్వాతి లక్ష్మి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హీరా నాయక్, సీహెచ్‌ఓ మోహన్ రావు, పీహెచ్‌ఎన్ చెన్నమ్మ, సత్యనారా యణ, ధనుంజయ, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారా బట్టీ ధ్వంసం

తాడిపత్రి రూరల్: మండలంలోని గోసువారిపల్లి సమీపంలో పొలాల్లో ఉన్న నాటుసారా బట్టీని గురువారం అప్‌గ్రేడ్ రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ సుధాకర్, సిబ్బంది కలసి ధ్వంసం చేశారు. వంద లీటర్ల సారా నిల్వ ఉన్న డ్రమ్మును పగులగొట్టారు. నాటుసారా తయారీ చేస్తున్న గద్దరగుట్టపల్లికి చెందిన గంగరాజుపై కేసు నమోదు చేశామని వారు తెలిపారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

తాడిపత్రి అర్బన్: శుక్రవారం ఉదయం 11 గంట లకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వ హించనున్నట్లు ఆర్టీసీ డీఎం జీఎల్.శంకర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయా ణికులు తమ విలువైన సూచనలను, సలహాలను 9959225856 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజే యాలని ఆయన కోరారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి

పామిడి: అనంతపురంలోని రూడ్‌సెట్ కార్యాలయం లో ఆసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జర్దోసి మగ్గం వర్క్, కంప్యూటర్ ట్యాలీపై ఉచిత శిక్షణను గ్రామీ ణులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తేజోత్స్న గురువారం సూచించారు. ఆధార్, రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. ఈ నెల 13 నుంచి 30 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలం లో ఉచిత భోజనం, వసతి సౌకర్యం ఉంటుందన్నారు. అదనపు సమాచారం కోసం 9618876060, 8309915577 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కమిషనర్ పర్యటన

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని జెడ్ వీరారెడ్డి కాల నీలో గురువారం మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా పర్యటించారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించడా నికి కమిషనర్ కాలనీకి వెళ్లారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు కమిషనర్ హామీ ఇచ్చారు. దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

ఎన్‌జీ రంగా సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరి

బుక్కరాయసముద్రం: వ్యవసాయరంగంలో ఆచార్య ఎన్‌జీ రంగా చేసిన సేవలు మరువలేనివని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి అన్నారు. గురువారం నార్పల మండలంలోని గొల్లపల్లిలో కృషి విజ్ఞానం కేంద్రం ఆధ్వర్యంలో ఆచార్య ఎన్‌జీ రంగా జయం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శాస్త్రవేత్తలు ఆచార్య ఎన్జీ రంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్త మాట్లా డుతూ ఆచార్య ఎన్‌జీ రంగా తన జీవిత కాలంలో పదవులు ఆశించకుండా రైతులు ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనే యులు, కేవీకే శాస్త్రవేతలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పామిడి: అప్పుల బాధతాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని కాలాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుం ది. పోలీసుల వివరాల మేరకు. గ్రామానికి చెం దిన జింకల మధు ట్రాక్టర్ డ్రైవర్‌గా, వ్యవసాయ కూలీగా పనిచేసేవాడు. ఈ క్రమంలో మద్యంకు బానిసై అప్పుల పాలయ్యాడు. అప్పులుతీర్చలేక విష రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలిం చారు. పరిస్థితి విషమించడంతో అనంతపురం సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. అతడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీ.. వృద్ధుడికి గాయాలు

గుత్తి: పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పూల కుంట గ్రామానికి చెందిన చిన్న కదిరప్ప రోడ్డు దాటుతుం డగా లారీ ఢీకొంది. ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. అనంతరం అనంత పురానికి రెఫర్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బాలికకు గాయాలు

గుంతకల్లు: పట్టణంలోని 60 అడుగుల రోడ్డులో గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఓ బాలిక తీవ్రంగా గాయపడింది. టూటౌన్ పోలీసుల వివ రాల మేరకు.. రాజేంద్రనగర్‌లో నివాసముంటున్న టైలర్ సత్తార్ కుమార్తె మల్లిక గురువారం ఇంటి నుం చి హోండా యాక్టివాలో సమీపంలోని 60 అడుగుల రోడ్డులోని అరుణ్ ఐస్ క్రీమ్ సెంటర్‌కు వెళ్లింది. ఐస్ క్రీమ్ కొనుగోలు అనంతరం యాక్టివాలో రోడ్డు క్రాస్ చేస్తుండగా.. ఓ యువకుడు ద్విచక్రవాహనంలో వేగంగా వచ్చి యాక్టివాను ఢీ కొట్టడంతో బాలిక 10 అడుగుల మేర ఎగిరి కిందపడింది. గాయపడిన బాలికను స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలిక పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో బంధువులు అనంతపురం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన టూటౌన్ పోలీసులు ర్యాష్ డ్రైవింగ్ చేసిన యువకుడు అంబేద్కర్ నగర్‌కు చెందిన చిరంజీవిగా గుర్తించినట్లు తెలిసింది.